SK1 NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 851 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | శనివారం 11-07-2026

రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు

## వైసీపీ కుట్రలు పన్నుతోంది



❇హిందుత్వంపై కొందరు ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారన్న విజయ్

❇పవన్ ను జడ శ్రవణ్ టార్గెట్ చేయడం వెనుక తాడేపల్లి పెద్దలు ఉన్నారని ఆరోపణ

❇జడ శ్రవణ్, రావణ్, ప్రకాశ్ రాజ్ పెయిడ్ ఆర్టిస్టులని విమర్శ

❇ప్రశ్న రావణ్, ప్రకాశ్ రాజ్, జడ శ్రవణ్‌లు పెయిడ్ ఆర్టిస్ట్‌లు: జనసేన ఎమ్మెల్యే

ఆంధ్రప్రదేశ్‌లో మతాల మధ్య చిచ్చుపెట్టి, అలజడులు సృష్టించేందుకు వైసీపీ తెరవెనుక పెద్ద ఎత్తున కుట్రలు పన్నుతోందని జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ ఆడుతున్న మిగతా 2లో

స్నాతకోత్సవాన్ని ఇతర జిల్లాలో

## నిర్వహించడం సముచితం కాదు.

ఏపీ గవర్నర్‌కు బొత్స లేఖ..

విజయనగరం జిల్లాలోని జేఎన్‌టీయూ గురజాడ తొలి స్నాతకోత్సవాన్ని అదే జిల్లాలో నిర్వహించాలని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఏపీ గవర్నర్ కు లేఖ రాశారు. స్నాతకోత్సవాన్ని విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించడం వల్ల విజయనగరం జిల్లా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, నిరసనలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు



అమరావతి : విజయనగరం జిల్లాలోని జేఎన్‌టీయూ గురజాడ తొలి స్నాతకోత్సవాన్ని అదే జిల్లాలో నిర్వహించాలని వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ఏపీ గవర్నర్ కు లేఖ రాశారు. స్నాతకోత్సవాన్ని విశాఖలోని ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించడం వల్ల విజయనగరం జిల్లా ప్రజల్లో తీవ్ర అసంతృప్తి, నిరసనలు వ్యక్తమవుతున్నా యని పేర్కొన్నారుఈ నిర్ణయం వల్ల జిల్లా ప్రజల గౌరవం, ఆనందం దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. విజయనగర ప్రజల అభిప్రాయాలను మిగతా 2లో

★సోషల్ మీడియాలో అభ్యంతరకర వీడియోలు, పోస్టులపై మంత్రుల ఆగ్రహం

★ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఈరోజు జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి సమావేశంలో సోషల్ మీడియా వేదికగా సాగుతున్న అసత్య ప్రచారాలపై సుదీర్ఘమైన చర్చ జరిగింది.

★డిజిటల్ వేదికల్లో ప్రభుత్వంపై, కూటమి నేతలపై వస్తున్న అభ్యంతరకర వీడియోలు, పోస్టులపై సమావేశంలో మంత్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

★భావ ప్రకటన స్వేచ్ఛను గౌరవిస్తూనే.. హద్దులు మీరి అసత్యాలు వక్రీకరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను మంత్రిమండలి ఆదేశించింది.

★సోషల్ మీడియా సైబర్ నేరాల నియంత్రణకు వెంటనే ఒక ప్రత్యేక 'టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేయాలని, అవసరమైతే నిపుణులను బయటి నుంచి తీసుకోవాలని సూచించింది.

★ఈ కేసులలో ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కొత్తగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించుకోవాలని స్పష్టం చేసింది.


వైసీపీ నేతలు వికృత శైలిని ఎంచుకున్నారు..

## వాళ్ల ట్రాప్‌లో పడొద్దు

**చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశం**

**అభ్యంతరకర వ్యాఖ్యలను ఉపేక్షించొద్దు**


**కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశం**



ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఈరోజు జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి సమావేశంలో సోషల్ మీడియా వేదికగా సాగుతున్న అసత్య ప్రచారాలపై సుదీర్ఘమైన చర్చ జరిగింది. డిజిటల్ వేదికల్లో ప్రభుత్వంపై, కూటమి నేతలపై వస్తున్న అభ్యంతరకర వీడియోలు, పోస్టులపై సమావేశంలో మంత్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.భావ ప్రకటన స్వేచ్ఛను గౌరవిస్తూనే.. హద్దులు మీరి అసత్యాలు వక్రీకరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను మంత్రిమండలి ఆదేశించింది. మిగతా 2లో

ఆ రోజు పోలీసులే నన్ను తప్పుదోవ పట్టించారు..

## అది పక్కా కుట్ర



⌘కరూర్ తొక్కిసలాట తర్వాత తొలిసారి ఆ జిల్లాకు సీఎం విజయ్

⌘ఘటనకు డీఎంకే, పోలీసులే కారణమంటూ తీవ్ర ఆరోపణలు

⌘నన్ను తప్పుదోవ పట్టించారని, ఇది ఒక కుట్ర అని వ్యాఖ్య

గతేడాది సెప్టెంబర్‌లో 41 మంది మృతికి కారణమైన కరూర్ తొక్కిసలాట ఘటన తర్వాత తమిళనాడు ముఖ్యమంత్రి మిగతా 2లో

నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలి..

## జనసేన నేతలకు పవన్ దిశానిర్దేశం

**నవంబరు లోపే స్థానిక ఎన్నికలు**

●జనసేన నేతలకు ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

●జనసేన పార్టీ కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో చేపట్టడం తక్షణ కర్తవ్యమని స్పష్టం చేశారు.

●పార్టీ నుండి ఎన్నికైన ప్రజాప్రతినిధులంతా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు




జనసేన నేతలకు ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. జనసేన పార్టీ కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో చేపట్టడం తక్షణ కర్తవ్యమని స్పష్టం చేశారు. రాత్రి పవన్ విజయవాడలో పార్టీ పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు, మిగతా 2లో

## మన ఓట్లను తొలగించేందుకు రకరకాల కుట్రలు జరిగే అవకాశం ఉంది

**మన ఓట్లను కాపాడుకోవడం అత్యంత కీలకం: సజ్జల**

●ఎస్‌ఐఆర్ ప్రక్రియ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ కీలక నేతలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.

●ఎమ్మెల్యేలు, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలతో నిర్వహించిన ఈ టెలి కాన్ఫరెన్స్‌లో ఎస్‌ఐఆర్ ప్రక్రియ, బీఎల్‌ఏల బాధ్యతలు, ఓటర్ల అవగాహన, ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజా పోరాటాల అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు.




ఎస్‌ఐఆర్ ప్రక్రియ తుది దశకు చేరుకున్న నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ కీలక నేతలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎమ్మెల్యేలు, అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలతో మిగతా 2లో

## భూకంపం మిగిల్చిన విషాదం..3,889 మంది మృతి

●రెండు వారాల క్రితం వెనిజువెలాలో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

●ఈ విధ్వంసం కారణంగా మృతిచెందిన వారి సంఖ్య 3,889కు చేరుకుంది.

దాదాపు 17 వేల మందికి పైగా గాయాలయ్యాయి



రెండు వారాల క్రితం వెనిజువెలాలో సంభవించిన భూకంపం తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ విధ్వంసం కారణంగా మృతిచెందిన వారి సంఖ్య 3,889కు చేరుకుంది. మిగతా 2లో

## వారు నన్ను చంపేయవచ్చు, అయినా బంగ్లాదేశ్ వెళ్తా

●బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా సంచలన ప్రకటన చేశారు.

●2024లో హింసాత్మక నిరసనల సమయంలో ఆమె భారత్‌కు పారిపోయి వచ్చారు.



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా సంచలన ప్రకటన చేశారు. 2024లో హింసాత్మక నిరసనల సమయంలో ఆమె భారత్‌కు పారిపోయి వచ్చారు. అప్పటి నుంచి ఇక్కడే ఆశ్రయం పొందుతున్నారు.ఇదిలా ఉంటే, 2026 డిసెంబర్‌లో మిగతా 2లో

## అమరావతి అప్పుల ప్రాజెక్ట్



▸▸ఏపీ రాజధానిఅమరావతి నిర్మాణ ఖర్చులపై మాజీ మంత్రి సాకే శైలజానాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

▸▸అక్కడ నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల అసలు వ్యయం ఎంతో ప్రభుత్వం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

▸▸రాజధానిలో వరదలుమాత్రమే కాకుండా, అవినీతి ప్రవాహం కూడా సాగుతోందని ఆయన ఆరోపించారు.

ఏపీ రాజధానిఅమరావతి నిర్మాణ ఖర్చులపై మాజీ మంత్రి సాకే శైలజానాథ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అక్కడ నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల అసలు వ్యయం ఎంతో ప్రభుత్వం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాజధానిలో వరదలుమాత్రమే కాకుండా, మిగతా 2లో

➤ఏపీలో ఆటోమోటివ్, ఈవీ ఎకోసిస్టమ్ అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి

➤పుంగనూరులో ఈవీ క్లస్టర్, గ్రీన్ కారిడార్లలో ఛార్జింగ్ స్టేషన్ల ఏర్పాటు

➤కొరియా సంస్థల కోసం ప్రత్యేకంగా రెండు ఆటో కాంపోనెంట్ పార్కులు

➤కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఏపీలో రేర్ ఎర్త్ కారిడార్ నిర్మాణం

➤సియోల్‌లో కొరియా ఆటో పరిశ్రమ ప్రతినిధులతో మంత్రి లోకేశ్ భేటీ

➤ఏపీలో పెట్టుబడులకు కొరియా సంస్థల సానుకూలత.. మంత్రి లోకేశ్ పర్యటన సఫలం

➤నాయుడుపేటలో రూ.1,595 కోట్లతో ప్లాంట్ ఏర్పాటు చేయనున్న షిన్‌హ్యూప్

➤శ్రీసిటీలో ఈవీ విడిభాగాల యూనిట్ ఏర్పాటు చేయాలని మోటివ్‌లింక్‌కు విజ్ఞప్తి

➤ఏపీలో ఎండ్-టు-ఎండ్ పీసీబీ క్లస్టర్ ఏర్పాటుకు సహకరించాలని కోరిన లోకేశ్

పుంగనూరులో ఈవీ క్లస్టర్..

## ప్రతి 30 కి.మీ.కు ఛార్జింగ్ స్టేషన్

**నాయుడుపేటలో షిన్‌హ్యూప్ భారీ పెట్టుబడి**

**ఈ ప్లాంట్ ద్వారా 2,170 మందికి ఉద్యోగ అవకాశాలు**



ఆంధ్రప్రదేశ్‌ను ఆటోమోటివ్, ఎలక్ట్రిక్ వాహన (ఈవీ) రంగంలో దేశానికే హబ్‌గా మార్చేందుకు పటిష్టమైన ప్రణాళికలతో ముందుకెళుతున్నామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన "సుస్థిర ఎలక్ట్రిక్ మొబిలిటీ మిగతా 2లో

## మహిళలు, బాలికలను కించపరిచే పోస్టులను సహించం



❖రాష్ట్రంలో సోషల్ మీడియా దుర్వినియోగం విపరీతంగా పెరిగిపోయిందని, దీనిపై మంత్రివర్గం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.

❖ కేబినెట్ భేటీ నిర్ణయాలను వెల్లడించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

రాష్ట్రంలో సోషల్ మీడియా దుర్వినియోగం విపరీతంగా పెరిగిపోయిందని, దీనిపై మంత్రివర్గం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. కేబినెట్ భేటీ నిర్ణయాలను వెల్లడించిన సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు, మిగతా 2లో

కర్నూలు సీమకిరణం నంద్యాల
తెలుగు దినపత్రిక
www.seemakiranam.com, www.seemakiranamnews.com



# 14న ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు చివరి రోజు

## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

## ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు రాజకీయ పార్టీలు, ప్రజలు పూర్తి సహకారం అందించాలి

## జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి






కర్నూలు ప్రతినిధి, జూలై 10, (సీమకిరణం న్యూస్): ఎస్.ఐ.ఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ గడువు 14 వ తారీఖున ముగుస్తూ ఉన్నందున పారదర్శకంగా, సమర్థవంతంగా పూర్తి చేయడానికి రాజకీయ పార్టీలు, ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి/ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ. సిరి రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశంలో కోరారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహణపై సమావేశం నిర్వహి నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇక నాలుగు రోజులలో గడువు ముగుస్తూ ఉన్నందున రాజకీయ పార్టీల బిఎల్వోలు సహకరించి ఎస్ఐఆర్ ప్రక్రియను విజయవంతం చేయాలని రాజకీయ పార్టీలను జిల్లా ఎన్నికల అధికారి కోరారు. ఎన్యుమరేషన్ ఫారాల లక్ష్యాన్ని నిర్దేశించుకుని పంపిణీ , స్వీకరణ కార్యక్రమం క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి అర్హుడైన ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. రాజకీయ పార్టీలు తమ తరఫున బూత్ లెవల్ ఏజెంట్లను (బీఎల్ఏలు) నియమించి, బూత్ స్థాయిలో ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు సహకరించాలని కలెక్టర్ కోరారు. బి ఎల్ ఓ మరియు బీఎల్ఏల సహకారంతో ఓటర్ల వివరాల పరిశీలన, అర్హుల గుర్తింపు, అవసరమైన సవరణలు మరింత సమర్థవంతంగా జరుగుతాయని తెలిపారు. రేపు రెండవ శనివారం, ఆదివారం రోజుల్లో కూడా జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు నేరుగా తమ పోలింగ్ కేంద్రానికి వెళ్లి బీఎల్ఓల వద్ద నుంచి ఎన్యుమరేషన్ ఫారాలను తీసుకుని, 2002 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేసుకుని , పూర్తి వివరాలతో, ఫోటోలతో ఫారాలను నింపి తిరిగి సమర్పించాలని సూచించారు. ఎవరూ తమ ఓటు హక్కును కోల్పోకుండా ఉండేందుకు ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఓటరు నమోదు, సవరణలు, మార్పులు , చనిపోయిన వారివి, వేరే ప్రాంతానికి వలస వెళ్లిన వారివి , డబుల్ ఎంట్రీలు మరియు అందుబాటులో లేని వారి ఓట్లు తొలగింపులు వంటి అంశాల్లో ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ బి ఎల్ వో లు , బి ఎల్ ఏ లు 13 వ తారీకు సోమవారం ఉదయం చర్యలు తీసుకుంటారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. ఈ విషయంలో రాజకీయ పార్టీలు పూర్తిగా సహకరించాలని కోరారు.ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువు అయిన జూలై 14వ తేదీలోపు ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియను వంద శాతం పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం కట్టుదిట్టమైన కార్యాచరణతో కృషి చేస్తోందని, రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలియజేశారు. జిల్లాలో 250 కొత్త పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు చేయడం జరిగిందని 48 పోలింగ్ స్టేషన్ల స్థానం మార్పు జరిగిందని కూడా తెలిపారు. బిఎల్ఓ లకు సహకరించడానికి డ్వామా , అంగన్వాడి మొదలగు సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ సమావేశానికి డిఆర్ఓ వెంకటనారాయణమ్మ , ఎలక్షన్ సెల్ సూపరిండెంట్ మురళి , బిజెపి పార్టీ ప్రతినిధి సాయి ప్రదీప్ , తెలుగుదేశం పార్టీ ప్రతినిధులు ఎల్వి ప్రసాద్ , మధు బాబు నాయుడు , జనసేన పార్టీ తరపున మంజునాథ్ , బహుజన సమాజ్ పార్టీ తరపున అరుణ్ కుమార్ , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఎస్. ఏ.షరీఫ్ మరియు అంజి , కమ్యూనిస్టు పార్టీ తరపున గౌస్ దేశాయ్ , ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున లాజరస్ పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు కావాలి











## ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలి

## కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు

## ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిన కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు

కర్నూలు ప్రతినిధి/కల్లూరు, జూలై 10 (సీమకిరణం న్యూస్): అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు కావాలని, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు బీఎల్ఓలకు సూచించారు.కల్లూరు మండల పరిధిలో జరుగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు గురువారం పరిశీలించారు.మండల పరిధిలోని 192, 193, 199, 200, 201 పోలింగ్ స్టేషన్లతో పాటు సుంకులమ్మ కట్ట ప్రాంతంలో జరుగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు. బూత్ స్థాయి అధికారులు నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే, ఓటర్ల వివరాల పరిశీలన, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు కావాలని, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, బూత్ స్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటుకున్న స్ఫూర్తి సభ్యులు





డోన్ టౌన్, జూలై 10,(సీమ కిరణం న్యూస్): డోన్ రైల్వే స్టేషన్ ప్రాంతంలో రోడ్డు పక్కన సరైన నీరు ఆహారం లేక అత్యంత దీన స్థితిలో, ఆపస్మారక స్థితిలో కొట్టుమిట్టాడుతున్న పేరు, వివరాలు తెలియని ఇద్దరు అభాగ్యులను స్ఫూర్తి సేవా సంస్థ సభ్యులు రక్షించి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారిని గమనించిన సభ్యులు, వెంటనే స్పందించి వారికి సపర్యలు చేశారు. తక్షణమే వారిని స్థానిక డోన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం డోన్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల సూచన మేరకు డోన్ పోలీస్ వారి సహకారంతో కర్నూలు సర్వజన ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం చేయిస్తున్నారు. స్పృహ లేని స్థితిలో ఉన్న అభాగ్యుల దీనస్థితిని చూసి చలించిన స్ఫూర్తి సభ్యులు సమయస్ఫూర్తితో స్పందించి ఇద్దరి ప్రాణాలు కాపాడిన 'స్ఫూర్తి' సభ్యులను స్థానికులు అభినందించారు. ఈ సందర్బంగా స్ఫూర్తి సభ్యులు మాట్లాడుతూ ?నిస్సహాయులకు, దీనులకు సహాయం చేయడమే తమ సంస్థ ముఖ్య ఉద్దేశమని, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి సభ్యులు స్ఫూర్తి మధు, నారాయణ స్వామి, శివయ్య, కటారుకొండ రమణ, కానిస్టేబుల్ ఆలా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలకు నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించాలి





డోన్ టౌన్, జూలై 10,(సీమ కిరణం న్యూస్): డోన్ పట్టణంలోఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా ఈ రోజు శుక్రవారం డోన్ పట్టణంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు.ఈ సందర్భంగా, ప్రజలు నీటి సరఫరా, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే కి వివరించారు.ఎమ్మెల్యే ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచిస్తూ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.

# డోన్ లో నూతన కోర్టు ఏర్పాటుకు బిల్డింగ్ పరిశీలన చేసిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ది






డోన్ టౌన్, జూలై 10,(సీమ కిరణం న్యూస్): డోన్ పట్టణంలో కొత్తగా శాంక్షన్ అయినా జూనియర్ సివిల్ కోర్టు ను ఏర్పాటు చేయడానికి ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కబర్ది అనువైన బిల్డింగ్ కోసం పాతపేటలోని పాత మున్సిపాలిటీ భవనాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి కర్నూలు జిల్లాకు మొత్తం 21 కోర్టులు శాంక్షన్ కాగా అందులో ఒకటి జూనియర్ సివిల్ కోర్టు డోన్ కి శాంక్షన్ చేయడం జరిగిందని ఈ కోర్టు ఏర్పాటు చేయడానికి పాత మున్సిపాలిటీ బిల్డింగ్ అన్ని విధాలుగా సౌకర్యంగా ఉందని తెలిపారు. ఆగస్టు 22వ తారీఖున నూతన కోర్టును ప్రారంభించడం జరుగునన్నారు. పట్టణంలో ఉన్న నాలుగు కోర్టులను ఒకే చోట ఏర్పాటు చేయడానికి బిల్డింగ్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని సంవత్సరంలో పూర్తవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక న్యాయమూర్తులు పాల్గొనడం జరిగింది.

# కర్నూలులో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల దాడి

## ఆరుగురు అరెస్ట్..

## అదుపులోకి ముగ్గురు మహిళలు, ముగ్గురు విటులు



కర్నూలు క్రైమ్, జులై 10 (సీమకిరణం న్యూస్): కర్నూలు నగరంలో అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు దాడి నిర్వహించారు. కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముజఫర్‌నగర్, ఆదిత్యనగర్ ప్రాంతాల్లోని ఓ ఇంటిలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో పోలీసులు తనిఖీలు చేపట్టారు. స్థానిక పెద్దల సమక్షంలో నిర్వహించిన తనిఖీల్లో ఆ ఇంటిలో పలువురు వ్యక్తులు ఉన్నట్లు గుర్తించిన పోలీసులు విచారణ చేపట్టారు. ప్రాథమిక విచారణలో అద్దెకు తీసుకున్న ఇంటిలో గుట్టుచప్పుడు కాకుండా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడైంది. ఈ కార్యకలాపాలకు మరికొందరు సహకరిస్తూ, పరిచయస్తుల ద్వారా వ్యక్తులను అక్కడికి రప్పిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ దాడిలో ముగ్గురు మహిళలతో పాటు ముగ్గురు విటులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిలో కర్నూలు బీ. తాండ్రపాడుకు చెందిన మహేశ్వర్, టీ. గోగులపాడుకు చెందిన ఖలీల్, ఒంగోలుకు చెందిన వెంకటేశ్వర్లు ఉన్నారు. మొత్తం ఆరుగురిపై అనైతిక రవాణా (నివారణ) చట్టం (పి ఐ టి ఏ) కింద కేసు నమోదు చేసి, రిమాండ్ నిమిత్తం గౌరవ న్యాయమూర్తి ఎదుట హాజరుపరిచినట్లు కర్నూలు నాల్గవ పట్టణ పోలీస్ ఇన్‌స్పెక్టర్ విక్రమ్ సింహా తెలిపారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద లేదా అసాంఘిక కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# వర్షాల కోసం ముస్లిం సోదరుల ప్రత్యేక నమాజులు

## అల్లాహ్‌ను వేడుకున్న ముస్లిం సోదరులు..

## సమృద్ధిగా వర్షాలు కురవాలని ప్రార్థనలు





వెల్దుర్తి, జులై 10, (సీమకిరణం న్యూస్): కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో శుక్రవారం జుమ్మా ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు, రైతులు సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక నమాజులు నిర్వహించారు.పట్టణంలోని ఐదు మసీదులకు చెందిన ఇమామ్‌లు, ముస్లిం పెద్దలు, యువకులు కలిసి చెరుకులపాడు గ్రామ రహదారికి ఆనుకుని ఉన్న పొలాల్లో సామూహికంగా సలాతుల్ ఇస్తిస్కా (వర్ష ప్రార్థన) నిర్వహించి అల్లాహ్‌ను ప్రార్థించారు.ఈ సందర్భంగా ఇమామ్‌లు పవిత్ర దివ్య ఖుర్‌ఆన్‌లోని ఆయతులను పఠించి, అనంతరం ప్రత్యేక దువా నిర్వహించారు. వర్షాభావ పరిస్థితులు తొలగిపోయి సమృద్ధిగా వర్షాలు కురవాలని, రైతుల పంటలు బాగా పండాలని, ప్రజలందరూ శాంతి, సౌభాగ్యాలతో ఉండాలని అల్లాహ్‌ను వేడుకున్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూ వర్షాల కోసం మూడు రోజుల పాటు ప్రత్యేక నమాజులు, ప్రార్థనలు కొనసాగిస్తామని తెలిపారు. భక్తిశ్రద్ధలతో దైవాన్ని ప్రార్థిస్తే అల్లాహ్ తన కరుణతో సమృద్ధిగా వర్షాలు కురిపిస్తాడనే విశ్వాసంతో ఈ ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

# ఏఎస్ పేటలో ఘనంగా మంత్రి ఆనం జన్మదిన వేడుకలు



నెల్లూరు, ఆత్మకూరు, ఏఎస్ పేట, జూలై 10, (సీమకిరణం న్యూస్) : రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి 75వ జన్మదిన వేడుకలను మండల కేంద్రమైన ఏఎస్ పేటలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు స్థానికంగా ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ సయ్యద్ ఖాజా రహమతుల్లా నాయబ్ రసూల్ స్వాముల వారి దర్గాలో స్వాములవారి సమాధులపై పూల చెద్దర్లు దుప్పట్లు ఎక్కించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజలకు మరింత సేవ చేసే విధంగా చల్లటి దీవెనలు అందించాలని ప్రార్థించారు. అనంతరం సచివాలయంలో భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. పెద్ద ఎత్తున అన్నదానం, రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి బ్లడ్ డొనేషన్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎడ్యుకేషన్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మండల టిడిపి కన్వీనర్ అబ్బూరి రమేష్ నాయుడు, మండల టిడిపి ఉపాధ్యక్షులు పులిమి సుధాకర్ రెడ్డి, రాజవోలు సొసైటీ అధ్యక్షులు కే నరసింహారెడ్డి, జిల్లా మాజీ తెలుగు యువత అధ్యక్షులు ఏలూరి మాలాద్రి నాయుడు, చిరమన మాజీ సర్పంచ్ కంచర్ల శ్రీహరి నాయుడు, నాయకులు షేక్ జిలాని భాష, షేక్ షబ్బీర్, షేక్ ఖాదర్ బాషా, షేక్ ఖాజా మియా మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడే జాతీయ లోక్ అదాలత్..

## ఉమ్మడి జిల్లాల కోర్టు ప్రాంగణాల్లో 31 బెంచీల ఏర్పాటు



కర్నూలు లీగల్, జూలై 11, (సీమకిరణం న్యూస్): జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకొని ఉమ్మడి జిల్లా కోర్టు ప్రాంగణాల్లో శనివారం లోక్ అదాలత్ నిర్వహించనున్నారు. కేసుల పరిష్కారానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్ధి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి గత కొన్ని రోజులుగా విస్తృత స్థాయిలో సన్నద్ధ చర్యలు చేపట్టారు. ఉమ్మడి జిల్లాలోని న్యాయమూర్తులతో ప్రత్యక్షంగా, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశాలు నిర్వహించి పెండింగ్ కేసుల పరిష్కారంపై దిశానిర్దేశం చేశారు. ఆయా ప్రాంతాల న్యాయమూర్తులు స్థానిక పోలీసు అధికారులు, న్యాయవాదులు, బ్యాంకు అధికారులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో పలుమార్లు సమావేశమై రాజీ మార్గంలో పరిష్కరించగల కేసులపై అవగాహన కల్పించారు. ఇప్పటికే ప్రీ లోక్ అదాలత్‌ల ద్వారా పలు కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన మొదటి లోక్ అదాలత్‌లో 40,049 కేసులను పరిష్కరించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వెల్లడించారు.జూలై 11న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో కక్షిదారులు తమ కేసులను త్వరితగతిన పరిష్కరించుకునేందుకు ఉమ్మడి జిల్లాలో మొత్తం 31 బెంచీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కేసులను రాజీ పూర్వకంగా పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధికారులు కోరారు.

# పొంగూరు లో ఘనంగా మంత్రి ఆనం జన్మదిన వేడుకలు





నెల్లూరు, మర్రిపాడు, జూలై 10, (సీమకిరణం న్యూస్) : మర్రిపాడు మండలం పొంగూరు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి 75వ జన్మదిన వేడుకలు స్థానిక టిడిపి నాయకులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాములవారి గుడిలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు చేసి మంత్రికి ఆయురారోగ్యాలు ఉన్నత పదవులు కల్పించాలని ప్రార్థించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి, స్వీట్లు కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం రాత్రికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి యువ నాయకుడు ఏలూరు శివప్రసాద్, ఏలూరు రామచంద్రయ్య, మాజీ వైస్ ప్రెసిడెంట్ ఏలూరు రమణయ్య, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సిరంగి నాగరాజు,సత్యాల గోపి, అన్నం మస్తాన్, పల్లవోలు దొరబాబు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వెల్దుర్తి మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం





వెల్దుర్తి, జూలై 10, (సీమకిరణం న్యూస్): విద్యుత్ లైన్లు, సబ్‌స్టేషన్ల నిర్వహణ పనులలో భాగంగా రేపు రెండో శనివారం వెల్దుర్తి, రామళ్లకోట, కలుగొట్ల సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు.అలాగే ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలోని వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు త్రీఫేజ్ విద్యుత్ సరఫరా వేళలు ఈ విధంగా ఉంటాయని పేర్కొన్నారు.

**అన్ని ఫీడర్లకు:**

ఉదయం 5:00 గంటల నుంచి 9:00 గంటల వరకు
మధ్యాహ్నం 1:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు
విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని వెల్దుర్తి మండల విద్యుత్ శాఖ అధికారులు కోరారు.

## మన్యం గజరాజుల కోసం కదిలిన కొమురంపులి ఏనుగుల తరలింపు సాధ్యమేనా



పార్వతీపురం మన్యం జిల్లాలో ఏళ్ల తరబడి కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న ఏనుగుల సమస్య త్వరలో పరిష్కారం అవుతుందా? అవుననే అనిపిస్తుంది. కొత్తగా అధికారంలోకి వచ్చిన ఎన్డీయే కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని ఏనుగుల సమస్యకు పరిష్కారం కోసం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందుకోసం అటవీశాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ముమ్మర కసరత్తు చేస్తున్నారు. ఇదే అంశం మన్యం జిల్లావాసుల్లో ఇప్పుడు కొత్త ఆశలు రేపుతుంది.ఏనుగుల గుంపు పార్వతీపురం మన్యం జిల్లావాసులకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. సాయంత్రం ఐదు తర్వాత ఇంట్లో నుండి బయటకు రావాలంటేనే భయంతో వణికిపోతున్నారు. నిత్యం సంచరించే ఏనుగుల గుంపు ఎప్పుడు, ఎక్కడ ఉంటాయో? ఎవరిపై ఎలా దాడి చేస్తాయో తెలియక బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఇప్పటికే జిల్లాలో సంచరిస్తున్న ఆరు ఏనుగులతోనే జిల్లావాసులు భయం భయంగా బతుకుతుంటే ఇప్పుడు కొత్తగా శ్రీకాకుళం జిల్లా నుండి మరో నాలుగు ఏనుగుల గుంపు జిల్లాకు చేరుకుంది.అలా వచ్చిన ఏనుగుల గుంపు కురుపాం మండలం జరడలో సంచరిస్తూ పంట పొలాలను ధ్వంసం చేస్తున్నాయి. గిరిజనులు పండిస్తున్న రాగులు, జొన్నలతో పాటు ఇతర చిరు ధాన్యాల పంటలను కూడా నాశనం చేస్తున్నాయి. కొత్తగా వచ్చిన ఏనుగులు గుంపు ప్రవర్తన కూడా భయానకంగా ఉండటంతో స్థానికులు వణికిపోతున్నారు. ఏనుగులను ఈ ప్రాంతం నుండి తరలించాలని ఏళ్ల తరబడి జిల్లావాసులు డిమాండ్ చేస్తున్న ఫలితం మాత్రం కనిపించలేదు. అయితే ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏనుగుల తరలింపు పై ముమ్మర కసరత్తు చేస్తోంది.ఈ నేపథ్యంలోనే ఎలాగైనా ఏనుగులను తరలించాలని అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు అటవీశాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్. ఏనుగుల తరలింపుకు ప్రత్యేక శిక్షణ పొందిన కుంకీ ఏనుగులను తీసుకువచ్చి వాటి సహాయంతో తిరిగి ఒడిశాలోని లఖేరి అటవీ ప్రాంతానికి తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అన్ని రకాలుగా ప్రత్యేక శిక్షణ పొందిన ఏనుగులను కుంకీ ఏనుగులు అంటారు. ఇవి రెచ్చిపోతున్న ఏనుగులను మచ్చిక చేసుకుని అటవీ ప్రాంతానికి తీసుకెళ్తాయి.అలాంటి కుంకీ ఏనుగులు జిల్లాకు తీసుకురావడానికి ఎలాంటి ఇబ్బందులు ఉంటాయి? కుంకీ ఏనుగులు జిల్లాకు తీసుకువస్తే వాటికి ఆశ్రయం ఎక్కడ కల్పించాలి? కుంకీ ఏనుగులకు జిల్లాలో సంచరిస్తున్న పది ఏనుగులను మచ్చిక చేసుకోవడం సాధ్యమేనా? ఈ ఆపరేషన్ చేయడానికి ఎంత ఖర్చవుతుంది? అందుకు కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పన పరిస్థితి ఏంటి? ఇలా అనే అనేక అంశాల పై ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు అధికారులు. పవన్ కళ్యాణ్ ఆదేశాలతో ఇప్పటికే ఆ దిశగా కసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వం అనుకున్నది అనుకున్నట్టు జరిగితే మరికొద్ది నెలల్లో ఏనుగుల తరలింపు ప్రతిపాదనలు కార్యరూపం దాల్చే అవకాశం కనిపిస్తోంది. అదే జరిగితే మన్యం జిల్లావాసులకు గొప్ప ఊరట అనే చెప్పవచ్చు..!

## నాగార్జున సాగర్‌లో కృష్ణమ్మ పరవళ్ళు 22 గేట్లు ఎత్తివేత పోటెత్తుతున్న పర్యాటకులు



నాగార్జున సాగర్ కు కృష్ణమ్మ పోటెత్తుతోంది. ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో నాగార్జున సాగర్ నిండు కుండలా మారింది. దీంతో అధికారులు 20 క్రస్ట్ గేట్లను ఎత్తారు. దీంతో నాగార్జున సాగర్ ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. ఎగువ నుంచి భారీగా వరద ప్రవాహం కొనసా గుతుండటంతో నాగార్జున సాగర్ వద్ద కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతోంది. 590 అడుగుల గరిష్ట నీటి స్థాయి మట్టం కలిగిన నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో ప్రస్తుతం 585.10 అడుగుల నీటి మట్టానికి చేరుకుంది. 312 టీఎంసీల నీటి నిలువ సామర్థ్యం కలిగిన ఈ రిజర్వాయర్ లో ప్రస్తుతం 297.50టీఎంసీలకు చేరుకుంది. శ్రీశైలం ప్రాజెక్టు నుండి మూడు లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. ఆశించిన స్థాయిలో నాగార్జునసాగర్ కు వరద రాకపోవడంతో రిజర్వాయర్ వట్టి పోయింది. 2022 ఆగష్టు 11న క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ఆ తర్వాత తొలిసారిగా ఇప్పుడు అధికారులు గేట్లను ఎత్తివేశారు.

**సాగర్ కు పర్యాటకుల తాకిడి..**

నాగార్జున సాగర్ గేట్లు ఎత్తిన విషయం తెలుసుకొని జలాశయం అందాలను చూసేందుకు రెండో రోజు కూడా భారీగా పర్యాటకులు తరలి వస్తున్నారు. దీంతో సాగర్ ప్రాజెక్టు పరిసర ప్రాంతాలన్నీ పర్యాటకుల సందడి నెలకొంది. సాగర్ వద్ద కృష్ణమ్మ జల సవ్వడిని పర్యాటకులు తమ సెల్ ఫోన్లలో బంధించుకుంటున్నారు. సాగర్ అందాలను తిలకించడానికి పర్యాటకులు సాగర్ కు వస్తున్నారు. సాగర్‌లో ఉన్న పర్యాట క ప్రాంతాలైన అనుపు, బుద్ధ వనం, కొత్త వంతెన, పాత వంతెన తదితర ర ప్రాంతాల్లో పర్యాటకుల సందడి నెలకొంది. హిల్‌కాలనీ విజయవిహార్ అతిథి గృ హం వెనక ఉన్న నూతన లాంచీ స్టేషన్ నుంచి జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండకు నాలుగు లాంచీ ట్రిప్పులను పర్యాటక శాఖ నడుపుతోంది.సాగర్ వరద కాల్వకు గండి..నాగార్జునసాగర్ వరద కాల్వకు గండి పడింది. అనుముల మండలం మారెపల్లి దగ్గర వరద కాల్వకు భారీ గండి పడడంతో కృష్ణా జలాలు వృధాగా పోతున్నాయి. ఈ నెల రెండో తేదీన లెవెల్ కెనాల్ దగ్గర మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి నీటిని విడుదల చేశారు. అయితే వరద కాలువ బలహీనంగా ఉండడంతో మారేపల్లి దగ్గర భారీ గండి పడింది. నీరు మొత్తం పొలాల్లోకి వృధాగా వెళ్తోంది. దీంతో అప్రమత్తమైన అధికారులు.. లో- లెవెల్ పంప్ హౌస్ దగ్గర నీటిని నిలిపివేశారు. మరోవైపు గండిని పూడ్చేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

## తెలంగాణలో రుణమాఫీ మంటలు కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్, బీజేపీ ఫైర్



రుణమాఫీ విషయంలో ఇప్పుడు అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. రుణమాఫీ విషయంలో తెలంగాణ సర్కారు రైతులను మోసం చేసిందని ఆరోపించారు మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి. దాదాపు 40 లక్షల మంది రైతులు లక్ష రూపాయల వరకు రుణం తీసుకుంటే 17 లక్షల మందికే మాఫీ చేశారన్నారు. రుణం మాఫీ కాని రైతులు వివరాలు పంపించాలన్నారు నిరంజన్ రెడ్డి. ఇందుకోసం తెలంగాణ భవన్‌లో ప్రత్యేకంగా ఓ నెంబర్ అందుబాటులో ఉంటుందన్నారు. రుణమాఫీ అయ్యేవరకు, రైతు హామీలు నెరవేర్చేవరకు తమ పోరాటం ఆగదని బీఆర్ఎస్ నేతలు స్పష్టంచేస్తునారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు ఈ నెల 15 వరకు 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామంటోంది ప్రభుత్వం. ప్రతిపక్షాల తీరుపై అధికార పార్టీ నేతలు మండిపడుతున్నారు. రైతాంగం ద్వారా రాజకీయం చేయాలని విపక్షాలు చూస్తున్నాయని ఆరోపిస్తున్నారు. అభూత కల్పనలతో రైతుల మనోభావాలను దెబ్బతీయవద్దని సూచిస్తున్నారు.మంత్రి తుమ్మల ఏమన్నారంటే..ఇప్పటి వరకు 30 వేల రైతుల ఖాతాలకు సంబంధించి సాంకేతికంగా ఇబ్బంది వచ్చిందని అంటున్నారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. లక్ష లోపు రుణాలకు సంబంధించి 17 వేల ఖాతాల్లో రుణమాఫీ జరగలేదన్నారు. దీనికి సంబంధించి 85 కోట్ల రూపాయలు తిరిగి వచ్చాయని మంత్రి తుమ్మల చెప్పారు. లక్షన్నర రుణమాఫీలో సాంకేతిక సమస్యలకు సంబంధించి ఇంకా డీటేయిల్స్ అందలేదన్నారు.ఇప్పటికే లక్షన్నరలోపు రుణాలు మాఫీ చేశామని.. త్వరలోనే రూ.2లక్షల వరకు రుణాలన్నీ మాఫీ చేస్తామని తుమ్మల చెప్పారు. ప్రతి రైతుకూ రుణమాఫీ చేసే బాధ్యత తమదని.. సాంకేతిక కారణాలతో ఎవరికైనా మాఫీకాకపోయినా..వాటిని పరిష్కరించి రుణమాఫీ చేస్తామన్నారు. రుణమాఫీ ప్రక్రియ ఇంకా పూర్తి కాలేదు.. అప్పుడే ప్రతిపక్షాలు గగ్గోలు పెడుతున్నాయంటూ విమర్శించారు. తమపై బురదజల్లితే ఆ బురద వాళ్ల మీదే పడుతుందని తుమ్మల నాగేశ్వరరావు కౌంటర్ ఇచ్చారు.బీజేపీ రచ్చబండ..ఇదంతా ఇలా ఉంటే రేపటి నుంచి గ్రామాల్లో రైతు రచ్చబండ నిర్వహించేందుకు సిద్ధం అవుతుంది బీజేపీ. రుణమాఫీపై తాము ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్‌కు విశేష స్పందన లభిస్తోందని ఆపార్టీ నేతలు అంటున్నారు. ఇప్పటి వరకు 27 వేల మంది రైతులు తమ సమస్యను ఫిర్యాదు రూపంలో చెప్పారంటున్నారు. రైతుల నుంచి సేకరించిన ఫిర్యాదులతో గవర్నర్ కలుస్తామంటున్నారు బీజేపీ నేతలు.నిరంజన్ రెడ్డి ఫైర్..రుణమాఫీ మాఫీ చేసినట్లు మాట్లాడుతున్నారే తప్ప ఎంత మందికి ఇచ్చారనేది లెక్క ఎందుకు చెప్పడం లేదని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. రుణమాఫీ కాని రైతులు వివరాలు తాము చూపించే నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపాలన్నారు. అయితే దీనికి కౌంటర్ ఇచ్చారు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు..

# అప్పుడు పారిపోయాడు ఇప్పుడు లండన్ నుంచి చక్రం తిప్పాడు కట్ చేస్తే షేక్ హసీనా చాప్టర్ క్లోజ్



బంగ్లాదేశ్‌లో విధ్వంసకాండ కంటిన్యూ అవుతోంది. దేశం మొత్తం అల్లర్లలో అట్టుడికిపోతోంది. రిజర్వేషన్ల విషయంలో చెలరేగిన మంటలు%ొా% దేశం మొత్తాన్ని తగలబెట్టేస్తున్నాయి. రాజధాని ధాకాలో పరిస్థితి అత్యంత భయానకంగా మారింది. సైన్యం సైతం ఆందోళనకారుల్ని కంట్రోల్ చేయలేకపోతోంది. ప్రజాప్రభుత్వం కూలిపోగానే బంగ్లాదేశ్ అల్లకల్లోలంగా మారింది. షేక్ హసీనా ఇంటిని ఆందోళనకారులు లూటీ చేశారు. కుర్చీలు, టేబుళ్లు, పూలబొకేలు అన్నిటినీ ఎత్తుకెళ్లిపోయారు. పరుపులు, ఫ్యాన్లు, ల్యాంపులు, ఇలా ఏది కనిపిస్తే అది దోచుకెళ్లారు. బంగ్లా ప్రధాని అధికారిక నివాసం గణభవన్‌లోనూ లూటీచేశాయి అల్లరిమూకలు. పోలీసులు, సైన్యం సైతం ఈ అరాచకాన్ని ఆపే ప్రయత్నమే చేయలేదు.బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా జరిగిన అల్లర్లు షేక్ హసీనా కుర్చీని లాగేసింది. బంగ్లాదేశ్‌లో 15 ఏళ్ల పాటు అధికారంలో ఉన్న షేక్ హసీనా.. దేశాన్ని వదిలి భారత్‌లో తలదాచుకున్నారు. షేక్ హసీనా నిష్క్రమణ తర్వాత బంగ్లాదేశ్‌లో ఆర్మీ పాలన కొనసాగుతోంది. బంగ్లాదేశ్‌లో జరిగిన ఈ తిరుగుబాటులో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) యాక్టింగ్ చైర్మన్ తారిక్ రెహమాన్ ప్రమేయం ఉన్నట్లు అనుమానిస్తున్నారు. ఇంతకాలం లండన్ ఉన్న రెహమాన్ బంగ్లాదేశ్‌కు తిరిగి వెళ్లే అవకాశం ఉందని చెబుతున్నారు. ఇంతకీ బంగ్లాదేశ్‌లో తారిక్ రెహమాన్ ఎవరో..? అతని స్థాయి ఏమిటో తెలుసుకోవడం అవసరం.తారిఖ్ రెహ్మాన్ %దీచీూ% తాత్కాలిక ఛైర్మన్. అతను ఫిబ్రవరి 2018 నుండి ఈ పదవిలో కొనసాగుతున్నాడు. అతను మాజీ అధ్యక్షుడు జియా ఉర్ రెహ్మాన్, మాజీ ప్రధాని ఖలీదా జియాల పెద్ద కుమారుడు. జియా ఉర్ రెహమాన్ బంగ్లాదేశ్ 7వ అధ్యక్షుడు. అదే సమయంలో, ఖలీదా జియా దేశ 10వ ప్రధానమంత్రి. ఇది మాత్రమే కాదు, ఆమె బంగ్లాదేశ్ మొదటి మహిళా ప్రధాన మంత్రి కూడా.నవంబర్ 20, 1965లో జన్మించిన తారిక్ రెహ్మాన్ అతి చిన్న వయసులోనే రాజకీయాల్లోకి వచ్చారు. అతను పాకిస్తాన్‌లోని కరాచీలో జన్మించారు. 2018లో ధాకా గ్రెనేడ్ దాడిలో అతనికి జీవిత ఖైదు పడింది. అప్పటి నుంచి ఆయన విదేశాల్లోనే తలదాచుకుంటున్నాడు. అతన్ని బంగ్లాదేశ్‌లో పరారీలో ఉన్న వ్యక్తిగా ప్రకటించారు. బంగ్లాదేశ్‌లో బీఎన్‌పీ అధికారంలో ఉన్నప్పుడు, తారిక్ రెహమాన్‌కు మంచి పేరు ఉండేది. ఖలీదా జియా తర్వాత, అతను అత్యంత శక్తివంతమైన నాయకుడుగా ఎదిగారు.ధాకాలోని షాహీన్ కళాశాలలో తన ప్రారంభ విద్యను పూర్తి చేసిన తర్వాత, అతను 1980లలో ధాకా విశ్వవిద్యాలయంలోని అంతర్జాతీయ సంబంధాల విభాగంలో చేరాడు. 1991 ఎన్నికలకు ముందు, అతను తన తల్లి బేగం ఖలీదా జియాతో కలిసి దేశంలోని దాదాపు ప్రతి జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని విజయం సాధించారు. ఆ తర్వాత అతని తల్లి బంగ్లాదేశ్ మొదటి మహిళా ప్రధాన మంత్రి అయ్యారు. అతను యూనిట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఉన్న బోగురాలో అట్టడుగు స్థాయి నుండి నాయకులను ఎన్నుకునే ప్రజాస్వామ్య ప్రక్రియను ప్రారంభించాడు. అతను 2009లో సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. క్రమంగా %దీచీూ% పునర్నిర్మాణంలో పాలుపంచుకున్నారు. 2018లో ఖలీదా జియా జైలు పాలైనప్పుడు, పార్టీ తాత్కాలిక అధ్యక్షుడిగా తారిక్ రెహ్మాన్‌ను నియమించారు. అప్పటి నుంచి షేక్ హసీనాకు వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు.1994లో, బంగ్లాదేశ్ మాజీ నేవీ చీఫ్ ఆ తర్వాతి ప్రభుత్వాలలో రెండుసార్లు మంత్రిగా పనిచేసిన దివంగత రియర్ అడ్మిరల్ మహబూబ్ అలీ ఖాన్ కుమార్తె డాక్టర్ జుబైదా రెహమాన్‌ను తారిక్ రెహమాన్ వివాహం చేసుకున్నారు. జుబైదా రెహమాన్ క్వాలిఫైడ్ కార్డియాలజిస్ట్. ధాకా మెడికల్ కాలేజీ నుండి శిక్షణ పొందారు. వీరికి జైమా జర్నాజ్ రెహ్మాన్ అనే కూతురు ఉంది.

# బంగ్లాలో ఆగని విధ్వంసకాండ అల్లర్లతో తగలబడుతోన్న ఢాకా సర్కార్ ఏర్పాటులో ఆర్మీ!

- **బంగ్లాదేశ్‌లో విధ్వంసకాండ కంటిన్యూ అవుతోంది.**
- **దేశం మొత్తం అల్లర్లలో అట్టుడికిపోతోంది.**
- **రాజధాని ధాకాలో పరిస్థితి అత్యంత భయానకంగా మారింది.**
- **పరుపులు, ఫ్యాన్లు, ల్యాంపులు, ఇలా ఏది కనిపిస్తే అది దోచుకెళ్లారు.**



బంగ్లాదేశ్‌లో విధ్వంసకాండ కంటిన్యూ అవుతోంది. దేశం మొత్తం అల్లర్లలో అట్టుడికిపోతోంది. రిజర్వేషన్ల విషయంలో చెలరేగిన మంటలు దేశం మొత్తాన్ని తగలబెట్టేస్తున్నాయి. రాజధాని ధాకాలో పరిస్థితి అత్యంత భయానకంగా మారింది. సైన్యం సైతం ఆందోళనకారుల్ని కంట్రోల్ చేయలేకపోతోంది. ఇప్పటివరకు 400మందికి పైగా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. నిన్న ఒక్కరోజే 135మంది మృత్యువాత పడ్డారు.ప్రజాప్రభుత్వం కూలిపోగానే బంగ్లాదేశ్ అల్లకల్లోలంగా మారింది. షేక్ హసీనా ఇంటిని ఆందోళనకారులు లూటీ చేశారు. కుర్చీలు, టేబుళ్లు,పూలబొకేలు అన్నిటినీ ఎత్తుకెళ్లిపోయారు. పరుపులు, ఫ్యాన్లు, ల్యాంపులు, ఇలా ఏది కనిపిస్తే అది దోచుకెళ్లారు. బంగ్లా ప్రధాని అధికారిక నివాసం గణభవన్‌లోనూ లూటీచేశాయి అల్లరిమూకలు. పోలీసులు గానీ, సైన్యం గానీ ఈ అరాచకాన్ని ఆపే ప్రయత్నమే చేయలేదు. ఇక బంగ్లాదేశ్ జాతిపిత, షేక్ హసీనా తండ్రి షేక్ ముజీబుర్ రహమాన్ విగ్రహాన్ని ధాకాలో అల్లరిమూకలు ధ్వంసం చేశాయి. బంగబంధు అని జనం పిలుచుకున్న ఈ నాయకుడి విగ్రహాన్ని కసిగా పగలగొట్టారు.రెండే రెండు రోజుల్లో బంగ్లాలో పరిస్థితులు అదుపుతప్పాయి. ధాకాలో రోడ్డెక్కిన లక్షలాది మంది జనం విధ్వంసం సృష్టించారు. మంత్రుల ఇళ్లు, అధికారిక నివాసాలు, ప్రభుత్వ కార్యాలయాలు, దుకాణాలు, బస్సులకు నిప్పుపెట్టారు. హింసాత్మక ఘటనలతో షేక్ హసీనా ప్రభుత్వం వణికిపోయింది. వందలాది మంది ప్రాణాలు కోల్పోవడంతో.. షేక్ హసీనా గద్దె దిగాల్సి వచ్చింది.బంగ్లా స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలకు 30శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ హసీనా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయమే ఈ రచ్చకు కారణం. హసీనా నిర్ణయానికి వ్యతిరేకంగా కొన్నాళ్లుగా ఆందోళనలు జరుగుతున్నాయి. 30శాతం రిజర్వేషన్లను 5శాతానికి కుదించాలని సుప్రీంకోర్టు తీర్పివ్వడంతో హసీనా ప్రభుత్వం మరింత ఇరకాటంలో పడింది. చివరికి, షేక్ హసీనా రాజీనామా.. దేశం విడిచి పారిపోయే వరకు దారితీశాయి పరిణామాలు.మరోవైపు బంగ్లా ఆర్మీ చీఫ్ జనరల్ వేకర్ నివాసంలో కీలక సమావేశమైంది. తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటు, కేబినెట్ సభ్యులపై చర్చించింది. అయితే షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్‌కి ఆహ్వానం అందలేదు. ఈ క్రమంలోనే ఈ సాయంత్రమే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వ ఏర్పాటు కోసం రాష్ట్రపతి భవన్‌కు ఆర్మీ చీఫ్ వెళ్లనున్నారు. మరోవైపు ప్రపంచ దేశాలు బంగ్లా సంక్షోభాన్ని పరిశీలిస్తున్నాయి. అటు ఐక్యరాజ్యసమితి సైతం బంగ్లాదేశ్ పరిణామాలను ఎప్పటి కప్పుడు గమనిస్తోంది.బంగ్లాదేశ్‌లో పరిణామాలు చకచకా మారిపోతున్నాయి. షేక్ హసీనా దేశం విచిడి పారిపోవడంతో పాలన మొత్తం సైన్యం చేతుల్లోకి వెళ్లిపోయింది. నోబెల్ గ్రహీత ప్రొఫెసర్ మహమ్మద్ యూనుస్‌ను చీఫ్ అడ్వైజర్‌గా నియమించారు. త్వరలోనే సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామంటోన్న ఆర్మీ చీఫ్ శాంతి స్థాపన కోసం విద్యార్థి సంఘాలతో చర్చలు జరుపుతున్నారు.49ఏళ్ల క్రితం ఇంతకంటే దారుణమే జరిగింది బంగ్లాలో. 1975 ఆగస్టులో అప్పటి రాజకీయ సంక్షోభంలో ప్రస్తుత ప్రధాని హసీనా తండ్రి షేక్ ముజిబుర్ రెహ్మాన్, అతని ఫ్యామిలీతోపాటు.. 18 సీనియర్ సైనికాధికారులను హత్య చేశారు దుండగులు. దాంతో.. హసీనా, ఆమె భర్త, పిల్లలు ఢిల్లీలో ఉండేందుకు అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం సాయం చేసింది. ఇప్పుడు కూడా అప్పటిలాగానే.. హసీనాకు ఆశ్రయం కల్పించింది భారత్.షేక్ హసీనా బంగ్లాదేశ్‌ను వీడేముందు హైడ్రామా జరిగింది. దేశం విడిచివెళ్లాలని హసీనాకు సైన్యం అల్టిమేటం ఇచ్చింది. దేశం విడిచి వెళ్లడానికి కేవలం 45 నిమిషాల టైమ్ మాత్రమే ఇచ్చింది సైన్యం. జాతిని ఉద్దేశించి ప్రసంగించే అవకాశం కూడా హసీనాకు ఇవ్వలేదు బంగ్లా సైన్యం. గత్యంతరం లేని పరిస్థితుల్లో భారత్‌ను సంప్రదించారు షేక్ హసీనా. దాంతో, బంగ్లా నుంచి హసీనాను సురక్షితంగా తీసుకొచ్చే బాధ్యత తీసుకుంది భారత్. హసీనా విమానానికి భద్రతగా రెండు రఫేల్ జెట్స్‌ను పంపింది. ఈ ప్రక్రియ మొత్తాన్ని స్వయంగా పర్యవేక్షించారు ఎయిర్ చీఫ్ మార్షల్ చతుర్వేది. నిన్న సాయంత్రం 5గంటల 45నిమిషాల టైమ్‌లో ఢిల్లీ హిండన్ ఎయిర్‌బేస్‌లో సేఫ్‌గా ల్యాండైంది హసీనా విమానం.యూకే శరణు కోరిన షేక్ హసీనా.. 19గంటలుగా ఢిల్లీలోని హిండన్ ఎయిర్‌బేస్‌లో ఎదురుచూపు చూస్తున్నారు. యూకే నుంచి అనుమతి వచ్చేవరకు భారత్‌లోనే ఉండనున్నారు హసీనా. నిన్న సాయంత్రమే హసీనాతో మాట్లాడిన భారత భద్రతా సలహాదారు అజిత్ దోవల్.. ఆ సమాచారాన్ని ప్రధాని మోదీకి నివేదించారు.బంగ్లాదేశ్ జాతిపితగా పిలిచే షేక్ ముజిబుర్ రెహ్మాన్ కుమార్తె.. షేక్ హసీనా. ముజిబుర్ రెహ్మాన్ బంగ్లాదేశ్‌కు తొలి అధ్యక్షుడు. ఆయన అధ్యక్ష పదవి చేపట్టిన కొన్ని నెలలకే.. అంటే 1975 ఆగస్టు 15న హత్యకు గురయ్యారు. ముజిబుర్‌తో పాటు హసీనా తల్లిని, ముగ్గురు సోదరులను సైనికాధికారులు హత్య చేశారు. ఈ హత్యలు జరిగినప్పుడు హసీనా వయసు ఆరేళ్లు. అప్పుడు ఆమె బంగ్లాదేశ్‌లో లేకపోవడంతో ప్రాణాలు దక్కాయి. 1981లో ఆమె బంగ్లాదేశ్ తిరిగి వచ్చాక రాజకీయాల్లో కీలక నాయకురాలిగా మారారు. ఆ సమయంలో ఎన్నోసార్లు గృహనిర్బంధానికి గురయ్యారు.1990 డిసెంబర్‌లో ప్రజల ఒత్తిడికి తలొగ్గిన బంగ్లాదేశ్ చివరి సైనిక పాలకుడు లెఫ్టినెంట్ జనరల్ మొహమ్మద్ ఎర్షాద్ రాజీనామా చేశారు. 1991లో జరిగిన ఎన్నికల్లో షేక్ హసీనా పార్టీకి మెజారిటీ లభించలేదు. ఆమె ప్రత్యర్థి ఖలీదా జియా నేతృత్వంలోని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ఆ తర్వాత 1996లో జరిగిన ఎన్నికల్లో అవామీ లీగ్ విజయం సాధించటంతో హసీనా తొలిసారి ప్రధానమంత్రి అయ్యారు.2001 అక్టోబరులో ఎన్నికల్లో ఖలీదా జియా నేతృత్వంలోని బీఎన్‌పీ, మూడు సంకీర్ణ భాగస్వామ్య పక్షాల చేతిలో అవామీ లీగ్ ఓడిపోయింది. 2004 ఆగస్టులో దేశ రాజధాని ధాకాలో అవామీ లీగ్ ర్యాలీపై జరిగిన గ్రెనేడ్ దాడిలో 22మంది మృతి చెందారు. ఆ దాడి నుంచి హసీనా బయటపడ్డారు. ఆ దాడి తర్వాత హసీనాకు ప్రజాదరణ విశేషంగా పెరిగింది. దాని ఫలితమే 2008 సార్వత్రిక ఎన్నికలు. ఆ ఎన్నికల్లో 300 స్థానాలకుగాను 250కి పైగా స్థానాల్లో హసీనా సారథ్యంలోని అవామీ లీగ్ జయకేతనం ఎగరవేసింది.ఇక 2014 జనవరిలో జరిగిన సార్వత్రిక ఎన్నికలను బీఎన్‌పీ బహిష్కరించింది. ఆ ఎన్నికల్లో అవామీ లీగ్ విజయం సాధించడంతో హసీనా మూడోసారి ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. 2024 జనవరిలో మళ్లీ బంగ్లాదేశ్ ప్రధానిగా షేక్ హసీనా ఎన్నికయ్యారు. మొత్తంగా 1996 నుంచి 2001 వరకు.. ఆ తర్వాత 2009 నుంచి ఆగస్ట్ 5న రాజీనామా చేసే వరకు బంగ్లాదేశ్‌ను పరిపాలించారు. ప్రపంచంలో అత్యంత ఎక్కువ కాలం ప్రభుత్వ అధినేతగా వ్యవహరించిన మహిళగా షేక్ హసీనాకు రికార్డ్ ఉంది.

# బ్రిటన్ వెళ్లే భారతీయులకు హెచ్చరిక ముందు వెనక ఆలోచించుకోవాలని వార్నింగ్



బ్రిటన్ వెళ్లాలనుకునే భారతీయులు.. కాస్త ముందువెనక ఆలోచించుకుని వెళ్లాలని వార్నింగ్ ఇచ్చింది భారత ప్రభుత్వం. బ్రిటన్‌లో అల్లర్లు అదుపుతప్పుతున్నందున.. జాగ్రత్తగా ఉండాలని సూచించింది. అందులోనూ వలసవాదులే టార్గెట్‌గా బ్రిటన్‌లో దాడులు జరుగుతున్నాయి. ఆల్రెడీ బ్రిటన్‌లో ఉన్న భారతీయులు.. స్థానిక సెక్యూరిటీ ఏజెన్సీల గైడెన్స్ పాటించాలంటూ లండన్‌లోని భారత హైకమిషన్ స్టేట్‌మెంట్ ఇచ్చింది.బ్రిటన్ అట్టుడికి పోతోంది. మనిషి రంగు చూసి మరీ దాడి చేస్తున్నారు. వలసవాదులను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న స్థానికులు. వీధుల్లోకి వచ్చి మరీ ఆందోళనలు చేస్తున్నారు. 2011 నాటి అల్లర్ల తరువాత ఆ స్థాయిని మించి హింస జరగడం ఇదే మొదటిసారి. ఇంతటి పరిస్థితికి కారణం.. వారం క్రితం జరిగిన మూడు హత్యలే. సౌత్ పోర్టులోని ఓ డ్యాన్స్ స్కూల్‌లో ముగ్గురు చిన్నారులను కత్తితో పొడిచి చంపేశారు దుండగులు. ఈ దాడిలో మరో పది మంది చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ పని చేసింది బ్రిటన్‌కు వలస వచ్చిన వ్యక్తే అంటూ ఆందోళనలకు దిగారు స్థానికులు. ఈ సంఘటన తరువాత మొదలైన అల్లర్లు దాదాపుగా బ్రిటన్ మొత్తం పాకాయి.ఒక్క సంఘటన.. ముగ్గురి మృతి కారణంగా జరుగుతున్న దాడులు కావివి. వలసవాదులపై, అంటే బ్రిటన్‌లో తలదాచుకునేందుకు వచ్చిన శరణార్థులపై పెరిగిన అసహనంతో జరుగుతున్న దాడులుగా చూస్తున్నారు విశ్లేషకులు. బ్రిటన్‌కు శరణార్థులుగా వచ్చిన వారికి ప్రత్యేక వసతి ఇచ్చి, ఆహార సదుపాయాలు కూడా చూస్తోంది అక్కడి ప్రభుత్వం. ఎన్నో ఏళ్లుగా నడుస్తోంది. పైగా మొదట్లో స్థానికులు కూడా శరణార్థుల పట్ల, వలస వచ్చిన వారి పట్ల దయతోనే ఉండే వారు. కాని, రానురాను వలసవాదుల అరాచకాలు పెరుగుతూ వచ్చాయంటున్నారు బ్రిటన్ వాసులు. శరణార్థులు ఉండే ప్రదేశం మీదుగా నడవాలన్నా సరే బ్రిటన్ ప్రజలు భయపడే స్థాయికి పరిస్థితులు మారాయి.అత్యాచారాలు, బెదిరింపులు, దొంగతనాలతో వలసవాదులు పేట్రేగిపోతున్నారని ఆరోపిస్తున్నారు. తలదాచుకోడానికి వచ్చిన వాళ్లు.. చివరికి బ్రిటన్ రాజ్యాంగాన్నే మార్చాలని డిమాండ్ చేసే స్థాయికి ఎదిగారంటూ ఆగ్రహావేశాలతో ఊగిపోతున్నారు బ్రిటన్‌వాసులు. ముఖ్యంగా ఓ వర్గం వారిపై బ్రిటన్ ప్రజల్లో అసహనం, ఆగ్రహం పెరిగిపోయింది. దేశంలో ఆ వర్గం వారి సంఖ్య విపరీతంగా పెరగడం, రాజ్యాంగాన్ని సైతం మార్చాలనే డిమాండ్ ఆ వర్గం వారి నుంచి వినిపిస్తుండడం.. స్థానికులైన బ్రిటన్‌వాసులకు అస్సలు రుచించడం లేదు.ఎన్నాళ్లగానో అణచిపెట్టుకున్న ఆవేశాన్ని.. సౌత్ పోర్టులో ముగ్గురు చిన్నారుల హత్య తరువాత ఇక ఆపుకోలేకపోయారు. అందుకే, "రూల్ బ్రిటానియా", "ఇంగ్లండ్.. టిల్ ఐ డై", "వుయ్ వాంట్ అవర్ కంట్రీ బ్యాక్" అనే నినాదాలతో హోరెత్తిస్తున్నారు. లివర్ పూల్, బ్లాక్ పూల్, హల్, బ్రిస్టల్, లీడ్స్, స్టోక్ ఆన్ ట్రెంట్, బెల్ ఫాస్ట్, నాటింగ్ హోమ్, మాంచెస్టర్‌లలో వలసవాదులు ఉండే హోటళ్ల మీద ఆందోళనకారులు దాడులకు దిగారు.అయితే, ప్రభుత్వ వాదన మరోలా ఉంది. ముగ్గురు చిన్నారులను హత్య చేసిన నిందితుడు.. వలసవాది కాదని చెబుతోంది అక్కడి ప్రభుత్వం. బ్రిటన్‌లో పుట్టి పెరిగిన.. బ్రిటన్‌లో అత్యధికులు అనుసరించే మతానికి చెందిన వ్యక్తే ఈ దురాగతానికి పాల్పడ్డాడంటూ ప్రభుత్వం ప్రకటించింది. అయినా సరే.. అల్లర్లు ఆగడం లేదు. శరణార్థులను ఉంచే హోటళ్లపైకి స్థానికులు రాళ్లు విసురుతూ, నిప్పు పెడుతున్నారు. షాప్స్, మాల్స్, వ్యాపార సంస్థల్లో లూటీలు జరుగుతున్నాయి. బ్రిటన్ వ్యాప్తంగా తమ దేశ రంగు కాని వాళ్లపై దాడులు చేస్తున్నారు. పరిస్థితి చేయి దాటుతుండడంతో ఇప్పటి వరకు వంద మందికి పైగా ఆందోళనకారులను అరెస్ట్ చేశారు పోలీసులు.ముగ్గురు చిన్నారులను చంపింది బ్రిటన్ వ్యక్తేనని చెబుతున్నా సరే ఆందోళనకారులు వినకపోవడంతో.. దీని వెనక ఇంగ్లీష్ డిఫెన్స్ లీగ్ అనే సంస్థ ఉందని అనుమానిస్తున్నారు. ఆ సంస్థకు అతివాద, ఛాందసవాదా అనే పేరుంది. వలసవాదులు ఎక్కువగా ఉండే ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుంటూ దాడులు చేస్తున్నది ఇంగ్లీష్ డిఫెన్స్ లీగ్ సంస్థేనని భావిస్తున్నారు. పైగా ఈ సంస్థకు స్థానికుల నుంచి మద్దతు కూడా పెరుగుతోంది. ఇదే బ్రిటన్ ప్రభుత్వాన్ని కలవర పెడుతోంది. కొత్తగా ప్రధాని బాధ్యతలు తీసుకున్న కీర్ స్టార్మర్‌కు ఇప్పుడీ అల్లర్లు సవాల్‌గా మారాయి. ఓవైపు ఉక్కుపాదంతో అల్లర్లను అణచివేస్తాం అని స్టేట్‌మెంట్లు ఇస్తున్నప్పటికీ.. దాడులు మాత్రం ఆగడం లేదన్న చర్చ జరుగుతోంది. బ్రిటన్ ప్రధానమంత్రి స్మార్మర్ చెప్పినంత సీరియస్‌గా.. అల్లర్ల అణచివేత జరగడం లేదని చెబుతున్నారు. ఆందోళనకారులు పోలీసులపైకి రాళ్లు, సీసాలు విసిరేశారు. ఈ హింసలో చాలామంది అధికారులు గాయపడ్డారు. మొత్తంగా బ్రిటన్‌లో అల్లర్లు ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు.

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com